REGD: NO H 18 విడి|ప్రతి 0–20పై. 19–11–65 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 46



విశ్వోదయ పక్షంగా శాశ్వత గౌరవసభ్యత్వ ఫలకాన్ని డాక్టర్ జాకీర్ హుసేన్‌కు అందిస్తున్న ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి

## కలకత్తా విశ్వభారతిలోని శాంతి నికేతనంవలె

# కావలి విశ్వోదయవారి 'జవహర్ భారతి'

## చరితార్థమైన నామాంకితోత్సవం

పేరుమార్పులో యింత మహాత్మ్యం వుంటుందని యెవరనుకొన్నారు? లేకుంటే వొక మారుమూలపట్టణంలో, మరుభూమి వంటి ప్రదేశంలోవున్న కావలికాలేజి పేరు వొక్కసారిగా దేశమంతటా యిట్లా విన్పిస్తుందా? పత్రికల ప్రథమపుటల్లో దర్శనమిస్తుందా? ఆకాశవాణి గొంతుకలోసైతం వినబడుతుందా? (పాపం, ఆకాశవాణి సోదరులు యీ కావలి కుగ్రామం ఎక్కడ వుందా అని వెతుక్కోలేక తికమకపడిపోయి, కావలి మద్రాసురాష్ట్రంలోని ఉత్తర ఆర్కాటుజిల్లాలో వుందని, రేడియో వార్తల్లోచెప్పి తమ భౌగ్రఫీ విజ్ఞానాన్ని బట్టబయలు చేసుకొన్నారు.) కావలి విశ్వోదయ విద్యాసంస్థతో పరిచయమున్న మన పోటీవారికి కావలికాలేజిఅన్నా, జవహర్ భారతిఅన్నా పెద్ద మార్పు కనపడకపోవచ్చునేమోగాని బయటివారు మాత్రం ఏమిటీ కావలికాలేజి విశిష్టత అని వొక్కసారి పర్యావలోకింటారు, తమ పత్రికల్లో వ్యాసాలువ్రాశారు.

జాగనేవుంది. కాని, ఈ కావలికాలేజివారు నెహ్రూ పేరు పెట్టుకున్న సందర్భంగా ఏర్పాటుచేసిన ఉత్సవాలలో పాల్గొన్న ఒక విజయవాడ దినపత్రిక విలేఖరి అన్నాడుకదా– "ఏముందీ కావలి కాలేజి విశేషం? భారత వుపాధ్యక్షులు శ్రీ జాకీర్‌హుస్సేన్, అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌గారలు రాకుండా



'విశ్వోదయ' సంస్థలకు ప్రాణవాయువు, రెక్టార్

**శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డి**

వుంటే ఈ కాలేజి నామరూపాలు తెల్సుకొనేవారెవరైనా వుంటారా?" అని అన్నాడు.

అప్పుడు యీ చిన్నవిలేఖరి వెంటనే అనక తప్పిందికాదు – మిత్రమా మీరు చాల పొరబడుతున్నారు. నిజమే వొక నిముషంపాటు వాళ్ళు రాలేదనుకుందాం. ఈ కాలేజి గొప్పతనం మీకు కనపడదా? ఈ స్వామి యీ విశ్వవిద్యాలయంనుంచి మంచి దిట్టమైన ప్రొఫెసర్లు శ్రీయుతులు ఎస్. వి. తీర్థా, డాక్టరు రషీదుద్దీన్‌ఖాన్, మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారల చేత వాకగోష్ఠి నేర్పాటుచేశారు. సాహిత్య గ్రంథాలను ప్రచురించి మేలు బంతులవంటి పుస్తకాలను ఆవిష్కరిస్తున్నారు. ఏ కాలేజీలు చేస్తున్నదీపనులు? అంతేకాదు, రాష్ట్రంలోని కాలేజి లెక్చరర్లందరినీ పిలిపించి కాలేజి లెక్చరర్ల సమస్యలను చర్చించేందుకు వేదిక నమర్చారు. ఎవరు చేస్తున్నారీపని? అంతేకాదు, ఆంధ్రలోవుండే ప్రయివేటు కాలేజి మేనేజిమెంటు కమిటీ వారలనుకూడా రావించి కాలేజీల నిర్వాహక సమస్యలనుసైతం గోష్ఠిగా చర్చించారు. రాజకీయక్లబ్బులని యేర్పరచి దానికి ప్రారంభోత్సవం చేయించుకున్నారు. ఒక చిత్రకళా ప్రదర్శననుసైతం యేర్పర్చారు. రవీంద్రుని పేరుతో కావలికి సమీపంలో సముద్రతీరాన సర్పరీష్కూలు మొదల్లో

—తరువ 7-వ పేజీలో

### విశ్వోదయ కావ్యావిష్కరణలు

# అనసూయగారి 'శ్యామపర్ణి' –కృష్ణశాస్త్రిగారి కృతులు



'శ్యామపర్ణి' రచయిత్రి

పిల్లకాయల చదువు సంధ్యలతో సరిపుచ్చుకోకుండా ఏమిటేమిటో ఎచ్చిపిచ్చి పనులన్ని పైనపెట్టుకొని చేస్తుంటారు– పట్టితక్కమనుషులు యీ కావలి కాలేజివారు (పేరు మారిందిగా, కావలి జవహర్ భారతి అని అందాం.)–అని పోకాయన అతిసునాయాసంగా అనేసివూరుకున్నాడు. కాని నేను సీరియస్‌గా చెప్తున్నాను– కావలి విశ్వోదయ వట్టివిద్యాసంస్థకాదు. నలిగిన బాటనేపడి కాల్చిద్చుకుంటూ పోవడమూ, కేవలం పట్టాదారులను వుత్పత్తి చేసే యంత్రశాలగావుండి వున్న దానితో సరిపెట్టుకోవడమూ గిట్టవు కావలి విశ్వోదయవారికి. విజ్ఞానం, వినోదం సహస్రముఖాలుగా తమ ఆవరణంలో విచ్చుకోవాలనీ; సాహిత్యం, సంగీతం, కళలు, రాజకీయాలు–యివన్ని తమకాలేజి దివాణంలో పల్లవించాలనీ విశ్వోదయ వారికి వల్లమాలినకోరిక, అంతస్తుకుమించిన ఆశ, తాహత్తుకుమించిన తాపత్రయం. అందుకనే కలలభూమి కావలి విశ్వోదయ అని యీ విలేఖరి అంటుంటాడు.

ఇప్పుడు విశ్వోదయవారు పుస్తక ప్రచురణశాఖనుకూడా ప్రారంభించారు. మంచివీ, మంచిని పెంచేవీ అయిన పుస్తకాలను ప్రకటిస్తున్నారు. అసలు నిజానికి

—తరువ 7-వ పేజీలో



మహాకవి కృష్ణశాస్త్రి



ఎడమవైపు చిత్రం: ఎన్. సి. సి. వందనస్వీకారానంతరం విశ్వోదయ కాన్వెంటు బాలిక ఎం. నళిని హుందాగా స్వాగతంచెప్తుండగా శ్రద్ధగా ఆలకిస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్. కుడివైపు: మరో విశ్వోదయబాలిక శోభారాణి ముద్దుముద్దుగా ముద్దుముచ్చటలుగొల్పుతూ స్వాగతపత్రం చదువుతుండగా ఆసక్తితో, ఆనందంతో ఆమెవంక చూస్తున్న ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుసేన్, ఆంధ్ర విద్యామంత్రి శ్రీ అల్లూరు బలరామరెడ్డి. (ఫోటో: స్టార్, కావలి)

అరకోటి జనాభా లేని

లోకవృత్తం

# రొడీషియాకు 3 ప్రభుత్వాలు!

## పాకిస్థాన్ అవకాశవాద, నీతిరహిత విదేశాంగ విధానంలో భుట్టో ప్రకటన ఒకభాగం

రొడిసియా విపరీతవాది ఏకపక్షంగా స్వాతంత్ర్యం ప్రకటించాడు. బ్రిటిష్ ప్రభుత్వపు గవర్నర్ స్మిత్తు మంత్రివర్గాన్ని డిస్మిస్ చేశాడు. బ్రిటిష్ విదేశాంగ మంత్రివిల్సన్ లో రిపోర్టుచేశాడు. భద్రతామండలి స్మిత్ చర్యను ఖండించింది ఐరాస సర్వసభ్య సమావేశం బ్రిటిష్ ప్రభుత్వం బలప్రయోగంచేత స్మిత్ ప్రభుత్వ అక్రమచర్యను ఎదుర్కోవలెనన్నది.

బ్రిటిన్ అంతవని చేయదలచుకోలేదు. ఆర్థికమైన ఆంక్షలు సాగించింది. పొగాకు పంటను రొడిసియా అమ్మివేసింది అందువలన ఆంక్షల ప్రభావం నెమ్మదిగా దాని మీద పడుతుంది. పంచదారను ఆ సీమలనుండి కొనేదిలేదని అమెరికా తెలియ



లార్డ్ అట్లీ

చేసింది.

రొడిసియాలో శ్వేతముఖుల ప్రభుత్వం ఎదురుతిరిగింది గనక సైరించారు; అదే గనక శ్యామవర్ణుల ప్రభుత్వమైతే ఏం జరి

గేదోనని ఘన (ఆఫ్రికా) రాజ్య నాయకుడు వ్యాఖ్యానించాడు. ఇటువంటి వ్యాఖ్య వస్తుందని ఊహించేకాపోలం, రొడిసియా



రొడీషియా తెల్ల నియంత విపరీతవాది స్మిత్

గవర్నర్ సహాయార్థం శాంతి, భద్రతలను కాపాడడానికి సైనికులను పంపిస్తామని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించింది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం స్మిత్ విద్రోహాన్ని బలపరచింది. రొడిసియా ప్రభు

## –అట్లీ అధిక ప్రసంగం

ప్రభుత్వం ఒకటి ఏర్పడి స్మిత్ విద్రోహాన్ని విరోధిస్తున్నది.

అనగా రొడిసియాకిప్పుడు ముచ్చటగా మూడు ప్రభుత్వాలున్నవి. జనాభా అరకోటి లేదు–అందులో మూడు ప్రభుత్వాలు!

దీని పరిణామం గమనించదగినదే!

ఆఫ్రికన్లకు ప్రాతినిధ్యం వహించే ఆఫ్రికా ఐక్యసంస్థ ఆమోదించే రొడిసియా ప్రభుత్వాన్ని ఆమోదిస్తామని మన ప్రభుత్వం చెప్పింది. స్మిత్ ప్రకటనను మనం

తిరస్కరించాము. ఇదే మన కర్తవ్యం.

• • •


ఇంకొక వింత వినండి. భుట్టో రష్యా వెళ్ళుతున్నాడు. ఎందుకోనం? భారతదేశానికి సోవియట్ యూనియన్ చేసే ఆయుధ సాయాన్నిగూర్చి అక్కడ చర్చిస్తాడట. అమెరికా ఉభయపక్షాలకు ఆయుధాల సప్లయి ఆపివేయగా రష్యా మిగ్గులను, మిగిలిన మిలిటరీ సప్లయిలను ఇండియాకెట్లా సప్లయిచేసిందో ఆయన తెలుసుకోవాలని కుతూహలపడుతున్నాడట

ఇంతేగాక టాష్కెంట్‌లో శాస్త్రి-అయూబ్‌గారల సమావేశం అనే ప్రతిపాదనను అంగీకరిస్తూ భుట్టో రావల్పిండిలో నవంబర్ 11 న ప్రకటించాడని రాయిటర్ ద్వారా తెలిసింది. ఇంతకు మునుపు, రష్యా ప్రధాని ఆప్రతిపాదనను చేసినపుడు శాస్త్రి తక్షణమే దానిని అంగీకరించాడుగాని అయూబ్‌ఖాన్ డొంకతిరుగుడుగా జవాబిచ్చాడు. ఇప్పుడు భుట్టోద్వారా ఈ ప్రకటన చేయించాడు.

దీనివలన, టాష్కెంట్ సమావేశంవల్ల తామాశించే ప్రయోజనాన్ని పాక్ ప్రభువులు లోకానికి ఒకవిధంగా వెల్లడించారు.

ఇంతేగాక, ఆవైపు తిరిగినందుకు ఈ

—తరువ 10 వ పేజీలో



బొంబయికి 15 మైళ్ళ దూరంలో ట్రాంబేవద్ద 537 ఎకరాలస్థలంలో అమెరికా రుణసహాయంతో నిర్మాణమై వుత్పత్తి ప్రారంభించిన ఎరువుల ఫ్యాక్టరీ. 31 కోట్ల 40 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మాణమైన ఈ ఫ్యాక్టరీ ఏటా 99,000 టన్నుల యూరియాను; 3,30,000 టన్నుల నైట్రో ఫాస్ఫేటును వుత్పత్తి చేస్తుంది. దేశంలోని ఎరువుల ఫ్యాక్టరీలన్నిటిలో యిది పెద్దది. ఈ ఫ్యాక్టరీలో అమోనియాఉదావకం తయారయ్యే విభాగమే పై చిత్రం.

# మన పత్రికారాజముల ప్రేరణ!

మనకేమార్గం శరణ్యం? అనే విషయమై యిటీవల మేము గావించిన వ్యాఖ్యలు పాఠకులకు పరిచయమే. గత వారం, క్రితంవారం పాక్ మూడవపంచవర్ష ప్రణాళికకు రష్యాసహాయం అందించడానికి చేసే కృషిని వర్ణించిన రావల్పిండి అక్టోబర్ 24 వత్తాంతాన్నికూడా ఒక గమనికగా ఉదహరించిన విషయం చదువరులెరుగుదురు.

ఆ వృత్తాంతాన్ని బట్టి కరెంట్ (Current) బొంబయి నవంబర్ 6 నందికలో, అదేతేదీగల మరాఠ బొంబయివార పత్రిక మార్చి ఆఫ్ ది నేషన్ (March of the Nation) సంచికలో వెల్లడిన వ్యాఖ్యలు వినండి. దినేముందు ఈ పత్రికలు రష్యామీద అభిమానంగల పత్రికలు

పోతేం... పోతేం...
పెకబ్రహ్మరి

కావని తెలుసుకోండి; కానంతమాత్రాన రష్యానుగూర్చి అవి వ్రాసేదంతా అబద్ధమని అనుకోవలసిందని మేమనడంలేదు; కావుకనకనే రష్యా పంది మాగధులు గావించే కీర్తింపులేగాక రెండవపక్షం కూడా మనకు తెలిసే అవకాశం వున్నదని భావించకూడదా? అట్లని రష్యాపై జరిగే ఆరోపణలన్నీ కేవలం యిటువంటి రెండవపక్ష వివరణకుమాత్రమే నంబంధించినవని మనం ఊహించగలమా? అందువలన, జాగ్రత్తగా, ఎవరేదిచెప్పినా వినడాం వట్టింది.

కరంట్ ఢిల్లీ బ్యూరోనుంచి ఈవిధంగా వర్తమానం అందినది. సోవియట్ రష్యాలో పాకిస్థానుకు అనుకూలమైన ఒక

—తరువ 11.వ పేజీలో


### పెనుకొండ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. S. No 211 of 1956. E. P. No. 214 of 1965.

బంగారుకొండ నంజప్ప – మడకశిర ... —వాది.

కనలా సుబ్బరాయుడు – అమిదాలగొంది - మడకశిర తా॥—ప్రతివాది.

వాదియొక్క పై డిక్రీబాకీకిగాను ప్రతివాదియొక్క షెడ్యూలు దాఖలా ఆస్తులను పైకోర్టువారి యెదుట బహిరంగముగా పగలు 10 గంటల నుండి 30-11-65 తేదిన వేలము వేయుదురు. గాన కొనదలచినవారు వచ్చి పాటపాడవచ్చును అని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:- అనంతపురం రి. డి. మడకశిర సబ్ రి. డి. కు చేరిన అమిదాలగొంది గ్రామం పొలములోని జమీనుల వివరము:-

| వ. నె | బాబు | స. నె. వై. | యె. ట్లు. | తరం |
|---|---|---|---|---|
| (1) | సర్కారుతరి | నె. 331-2 రు, | యె 0—53 ట్లు | రూ. 2—11—0 |
| (2) | డిటో | నె. 273-6 రు, | యె 2—46 ట్లు | రూ. 12— 7—0 |

ఇందులోని భూమినహా.


పై జమీనులు ఫలవృక్షములు, బావి, లోనుసహా $\frac{1}{3}$ భాగం సంపూర్ణం హక్కు.

| | | | | |
|---|---|---|---|---|
| (3) | సర్కారుకుష్కి | నె. 271 రు, | యె 16—49 ట్లు | రూ. 8— 4—0 |
| (4) | డిటో | నె. 273-9 రు, | యె 0—70 ట్లు | రూ. 0— 6—0 |
| (5) | డిటో | నె. 226-3 రు, | యె 2—57 ట్లు | రూ. 0—15—0 |
| (6) | డిటో | నె. 270-1 రు, | యె 7—00 ట్లు | రూ. 2—10—0 |

3 to 6 ఐటములు జమీనులు, చింతకానుగ వగయిరా ఫలవృక్షములలోను $\frac{1}{4}$ భాగం సంపూర్ణం.

మరా:- 17-12-55 తేదిన 1, 3 ఐటములు జమీనులు రూ. 500/- లకు గవర్నమెంటు తక్కావికి రామయ్య వగైరాలు ఆయకం వుంచినారు. (యిందుకు లోబడి వేలము.)

—డి. నారాయణస్వామి - వాది అడ్వకేటు.



పాకిస్థాన్ వారి మొదటి శాబర్ జెట్ విమానాన్ని కూల్చిన హవల్దార్ పోతరాజుకు 10 తేది ఒంగోలు బ్రహ్మరథం పట్టింది. ప్రజలు వీరపూజ చేశారు. చిత్రంలో ఎడమవైపు : నాట్ విమానాకృతిలో వున్న పూలరథంపై వూరేగింపబడుతున్న పోతరాజు. కుడివైపు : వుపన్యసిస్తున్న పోతరాజు-ప్రక్కన సభకు అధ్యక్షత వహించిన గుంటూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రొండా నారపరెడ్డి; వెనుక కూర్చున్నవారు రైట్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నల్లూరి అంజయ్య; పట్టణ జనసంఘం అధ్యక్షుడు శ్రీ రావినూతల రామచంద్రరావు.




* విడవలూరు కాలేజి సారస్వత సభలు
* మోసానికి గురియైన అల్లూరు పిల్లలు
* దర్శిక్షామం: కలెక్టరు పరిశీలన
* తూర్పు కంభంపాడు అగ్నిప్రమాదం
* కమ్మవారిపాలెం-వింజమూరు శిబిరాలు
* ఆలస్యమవుతున్న ఆత్మకూరు తపాలు

### విడవలూరు కాలేజి

కాలేజి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గత 26 తేది సభ జరిగింది. ఆనాటి వుపన్యాసకులుగా ఆహ్వానింపబడిన ఆదార్శ శ్రేష్ఠుడు శ్రీ సుగ్రం సుబ్బరామయ్యగారిని ప్రిన్సిపాల్ శ్రీ బి. సుబ్రహ్మణ్యం విద్యార్థులకు పరిచయం చేస్తూ, సుబ్బరామయ్యగారి ఆంగ్ల-ఆంధ్ర-గీర్వాణ భాషా పాండిత్యాన్ని పొగడినారు. అధ్యక్షుడుగా వారి బోధనావైదుష్యాన్ని, నిడుబ్రోలు కాలేజి ప్రిన్సిపాల్‌గా వారి పరిపాలనా సామర్థ్యాన్ని కొనియాడారు. సుబ్బరామయ్యగారు తన వుపన్యాసంలో ఇంగ్లీషును విస్మరించవద్దని, ఆధునిక మానవునికి ఆభాష అత్యవసరమని చెప్పారు.

—తరువాయి 8 వ పేజీలో

## కావలి మద్రాసు రాష్ట్రంలో నిదట!

### ఆలిండియారేడియో భౌగోళిక పరిజ్ఞానం!

15 తేది వుదయం ఆలిండియా రేడియో వార్తాప్రసారకుడు – ఉపరాష్ట్రపతి డాక్టరు జకీర్‌హుసేన్ ప్రసంగాన్ని చెప్తూ, ఆయనమద్రాసు రాష్ట్రంలోని కావలిలో మాట్లాడినట్లు తన భౌగోళిక పరిజ్ఞానాన్ని వెల్లడించుకున్నాడు. రేడియోల్లోనే యింత అపభ్రంశంగా వస్తే; స్కూల్ ఫైనల్ విద్యార్థులు, సర్వీస్ కమిషన్ అభ్యర్థులు తప్పువడడంలో ఆశ్చర్యమేముంది.

దక్షిణభారతదేశమంతే మద్రాసనే పూర్వపు భారతపాటకాభిప్రాయం విదేశ, వుత్తర భారతదేశీయుల్లో పోలేదన్నమాట!

# ఆంధ్రవీరుడు పోతరాజు
## ఒంగోలు ప్రజల అఖండ సన్మానం

ఒంగోలు పట్టణం వీరపూజచేసింది. భారత-పాకిస్థాన్ యుద్ధంలో, పాకిస్థాన్ వారి ప్రథమ శాబర్‌జెట్ విమానాన్ని నేల కూల్చిన ఆంధ్రవీరుడు హవల్దారు పోతరాజును అఖండంగా, హార్దికంగా, అపూర్వమైనరీతిలో సన్మానించింది. ఒంగోలు చరిత్రలో యింతటి ప్రజోత్సాహం, యింతటి చైతన్యం ఇటీవల ఎన్నడూ కనుపించలేదు.

10 తేది సాయంకాలం ఒంగోలుకు విచ్చేసిన హవల్దార్ పోతరాజుకు పట్టణ పొలిమేరలలోనే స్వాగతం యివ్వబడింది. బొట్లు మ్రోగాయి. తోరణాలు నవ్వాయి. ప్రజల ముఖాలు వికసించాయి. జై జై నినాదాలుమిన్నుముట్టాయి. జనప్రవాహం నిలువెత్తున ఒంగోలు వీధులలో ప్రవహించింది.

### ఒంగోలువార్తలు

గర్వించదగిన భారతీయ యుద్ధవిమానం 'నాట్' ఆకారంలో తీర్చబడి, రమ్యంగా అలంకరించబడిన రథంలో పోతరాజును ఆశీనులను చేసారు. వారి ప్రక్కన డిస్ట్

—తరువాయి 10 వ పేజీలో



నెల్లూరు ఎన్. సి. సి. అఫిషియేటింగు ఆఫీసరు కమాండింగ్‌గా నియమితులైన శ్రీ ఎస్. మస్తాన్ రెడ్డి ఎం.ఎ.,బి.ఎల్.


### సూళ్ళూరు పేట పంచాయతి సమితి - నెల్లూరుజిల్లా
## టెండరు నోటీసు

సూళ్ళూరుపేట పంచాయతి సమితి ప్రాథమిక పాఠశాలలకు క్రింది కనుపరచిన టేకు - కర్రసామానులు (Wooden Furnitur<sub></sub>e) సరఫరా చేయుటకు నిర్ణీతకాలములో సీలువేసిన టెండర్లు సూళ్ళూరుపేట పంచాయతి సమితి బ్లాకు డవలప్‌మెంటు ఆఫీసరుకుగాని లేక వారిచే నియమింపబడిన ఆఫీసరు చేగాని 3-12-65 తేది సాయంకాలం 3 గంటలకు తీసుకొనబడును. అదేరోజు సాయంకాలం 5 గంటలకు సదరు టెండర్లు తెరువబడును. వస్తువు - వాటి కొలతలతో రేటు వివరములు తెలుపవలెను. అట్లు తెలుపని యెడల అట్టి టెండర్లు ఆమోదింపబడవు. ఈ క్రింది సుదహరించిన కర్రసామానులు (Wooden Furniture) సరఫరా చేయుటకు

| వరుస నెం. | వస్తువు పేరు | కావలసిన సంఖ్య | వస్తువు కొలతలు | ధరావతు సొమ్ము | పనిపూర్తి చేయుకాలం |
|---|---|---|---|---|---|
| (1) | సీటింగు ప్లాంక్సు అతుకులు లేకుండ (టేకుకర్రతో) | 200 | 6'X1'X1'' | 350/- | 31-1-66 |
| (2) | లాంగ్ బెంచీలు అతుకులు లేకుండ (టేకుకర్రతో) | 100 | 6'X15''X1'.6'' | | |
| (3) | ఆఫీసుకుర్చీలు (చేతులతో) (టేకుకర్రతో) | 40 | స్టాండర్డ్‌సైజు | | |
| (4) | టేబులు (ఒక డ్రాయరుతో) (టేకుకర్రతో) | 40 | 2'.6''X2.'0X1'.9'' | | |
| (5) | నల్లబల్లలు (స్టాండులతో) (టేకుకర్రతో) | 50 | 4'.6''X3'.0 | | |
| (6) | నల్లబల్లలస్టాండ్సు మాత్రమే (టేకుకర్రతో) | 50 | —— | | |
| (7) | రికార్డుపెట్టెలు (టేకుకర్రతో) | 80 | 2'.6''X1'.6''X1'.6'' | | |

స్పెసిఫికేషన్ ప్రకారములేని కర్రసామానులు పూర్తిగా నిరాకరించబడును. ఆలస్యముగా దాఖలు చేయబడిన టెండర్లు ఏ పరిస్థితిలోను అంగీకరింపబడవు. ఏ ఒక టెండరు లేక అన్ని టెండర్లుగాని ఏ కారణము చెప్పకుండగనే నిరాకరించు అధికారము సూళ్ళూరుపేట బ్లాక్ డవలప్‌మెంటు ఆఫీసరుకు కలదు. టెండరు పై పనికిగాను ధరావత్తుగా రూ. 350/- లు (మూడువందల ఏబదిరూపాయలు) సూళ్ళూరుపేట పంచాయతి సమితి ఫండుకు సూళ్ళూరుపేట సబ్ ట్రెజరీలో కట్టిన చలానాను జతపరచవలెను. లేదా బ్యాంకు డ్రాఫ్టు జతపరచవలెను. అట్లు జతపరచని యెడల టెండర్లు అంగీకరింపబడవు.

—టి. యస్. కుమారస్వామి,
బ్లాకు డవలప్‌మెంటు ఆఫీసరు i/c సూళ్ళూరు పేట.


# ఎడారైన తిక్కవరంఫిర్కా
## కలెక్టరు సంచారం: ప్రజల ఆర్తనాదం

కోట సమితిలోని క్షామ పరిస్థితులను చూచుటకు కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ 9 తేది తిక్కవరం ఫిర్కాలో సంచరించారు. గూడూరు డిప్యూటీ కలెక్టరు, తాసిల్దారు, సమితి అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ ఎల్లల వేణుగోపాలరెడ్డి, బి. డి. ఓ. శ్రీ ఎస్. శ్రీనివాసరావుగారలుకూడా వారితో పర్యటించారు.

కలెక్టరుగారిబృందం జీపులో గూడూరు-వినూరు రోడ్డులో ప్రయాణం చేస్తుంటే, రోడ్డుకిరువైపులా కనుచూపుమేరలో పైరు కనుపించలేదు, అంతా బీడుపడిపోయివుంది. ఈ తిక్కవరం ఫిర్కారైతులు పచ్చనిపైరుచూచి మూడేళ్ళయింది. ఈ సంవత్సరమూ యింతవరకు పైరు ఎక్కలేదు, కార్మికకర్షకులు దినవస్త్రులతో, వుండూరు వదలిపెట్టిపోలేక, బావలేక బ్రతికి మర్యరంగా కాలంగడుపుతున్నారు. వీళ్ల దీనస్థితిని కండ్లారాచూచిన కలెక్టరుగారు వారిని పూరడించారు. ఎక్కడ చెరువు కనబడినా, ఎక్కడ మాగాణిభూమి కనబడినా కలెక్టరుగారు జీపునిలిపి దిగి చూచారు. చెరువుల్లో నీరులేదు, కయ్యల్లో పైరులేదు! ఈ ఫిర్కాలో గత రెండేళ్ల

—తరువాయి 10 వ పేజీలో

